RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 232 గురువారం జూన్ 19 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ఆ ఎమ్మార్వో ఓ అవినీతి తిమింగలం

-హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం అవినీతి తిమింగలం

-భూముల రిజిస్ట్రేషన్ కోసం లంచం ఒక్కొక్క రిజిస్ట్రేషన్ కు లక్షల్లో డిమాండ్.

-ఆ ఆఫీసులో నాలా పర్మిషన్ కు ఎకరానికి లక్ష పైగా డబ్బుల డిమాండ్

-చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చిన రైతులకు చేతి వాటం చూపించడం.

-ఫ్యామిలీ సర్టిఫికెట్ లో పేర్లు సరిగా లేకపోయినా అక్కడ లంచం తోనే పని

-డబ్బులు ఇస్తేనే పాస్ బుక్ అన్నదమ్ములదైనా తల్లిదండ్రులైన కంప్యూటర్ ఆపరేటర్, ఆర్ ఐ, దగ్గర నుండి మొదలుపెడితే ఎమ్మార్వో దాకా దొరికినంత దోచుకోవడం.


-చనిపోయిన వ్యక్తులనే సాక్షాలుగా సంతకాలు కూడా పెట్టించడంలో ఎమ్మార్వో స్టైల్ వేరు


పాస్ బుక్ లు తనిఖీ చేస్తే ఆ అవినీతి తిమింగలం బండారంతా బయటకు వస్తుంది

-సర్టిఫికెట్లు కోసం లబ్ధిదారుల పాట్లు, కార్యాలయం ముందు పడి కాపులు అక్కడ అటెండర్ నుండి కంప్యూటర్ ఆపరేటర్ వరకు ముడుపులు ముట్ట చెప్తేనే తప్ప

-లేకపోతే సర్టిఫికెట్లు కావు లబోదిబో మంటున్న సామాన్య ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది..





స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం : వరంగల్ హనుమకొండ ఉమ్మడి జిల్లా హసన్ పర్తి ఎమ్మార్వో ఆఫీస్ లో నాలా పర్మిషన్ కి 1 ఎకరానికి ఒక లక్ష రూపాయలు డబ్బులు డిమాండ్ ఏళ్ల పురం అనే గ్రామంలో చాపల చెరువు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉన్నది ఇట్టి భూమిని కూడా హసన్ పర్తి ఎమ్మార్వో చేపల చెరువు చుట్టు వుండే రైతులకు ఆ చెరువును రిజిస్ట్రేషన్ చేసిన ఘనత ఎమ్మార్వో ఎమ్మార్వో ఆఫీసులో ప్రతి పనికి ఒక రేటు స్లాట్ బుకింగ్ చేసుకున్న కూడా రిజిస్ట్రేషన్ల కోసం రోజులు తరబడి ఆ ఆఫీస్ చుట్టూ తిరగవలసి వస్తుంది ఆ ఆఫీసులో ఎమ్మార్వో డ్రైవర్ ధరణి కంప్యూటర్ ఆపరేటర్ వీళ్ళిద్దరూ రాజ్యమేలుతున్నారు వీళ్ళు చెప్పిందే వేదం వీళ్లదే ఆఫీసులో హవా నడుస్తుంది వీళ్ళు ప్రజల దగ్గర లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారు అవినీతి




అడ్డగా మారిన హసన్ పర్తి ఎమ్మార్వో ఆఫీస్ రోజు రోజుకు పెరుగుతున్న ఎమ్మార్వో అవినీతి అక్రమాలు. లంచగొండితనం భూ రికార్డులో అవకతవకలు, ఉన్నాయని అన్నదమ్ములకు రిజిస్ట్రేషన్ పత్రాలలో తప్పులు లేకుండా సృష్టించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పెద్ద ఎత్తున గుసగుసలు ఎమ్మార్వో నుండి మొదలుపెడితే కంప్యూటర్ ఆపరేటర్, డ్రైవర్ చెప్పిందే వేదం సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రజలు తమ పనుల కోసం ఆఫీస్ కు వస్తే ఎమ్మార్వో నుండి మొదలు పెడితే, కంప్యూటర్ ఆపరేటర్, డ్రైవర్ వరకు లంచాలు ఇవ్వాల్సి వస్తుంది ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి వెళ్ళినప్పుడు వారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు ఎమ్మార్వో తమ అధికారాలను ఉపయోగించి అక్రమంగా డబ్బులు సంపాదించి కోట్లు గడిస్తున్నాడు ఇలా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రెచ్చిపోతున్న ఆ తహసీల్దార్ అతనికి అడ్డు చెప్పే వాళ్ళు లేరా, ఇంకా చెప్పకపోతే ఆగడాలు మితిమీరి అవినీతికి అడ్డగా మారిన ఆ ఆ తిమింగలాన్ని ఏం చేస్తారు అధికారులు. గతంలో నగర పరిధి మండలాల్లో అక్రమార్కులకు గట్టిగానే సహకరించినట్లు సమాచారం గతంలో తహసిల్దార్ గా విధులు నిర్వహించిన సమయంలో సదరు తహసీల్దార్ చేసిన తప్పులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు. పదుల సంఖ్యలో ఇప్పటికి అదే కార్యాలయం చుట్టూ న్యాయం కోసం తిరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. అవినీతి తిమింగలంగా మారిన అధికారి సదురు అధికారి ఎక్కడ విధులు నిర్వహించిన అందినా కాడికి దండుకొని అక్రమాలకు పాల్పడుతున్నాడు తహసిల్దార్ పై ఏసిబి అధికారులు దృష్టి సారించాలని ప్రజలలో పెద్ద ఎత్తున గుసగుసలు, తహసిల్దార్ నేరుగా మాట్లాడడు అతనికి మధ్యలో ఒక మధ్యవర్తిలతో సెటిల్మెంటు చేపిస్తాడు చేసినా ఆ అవినీతి తిమింగలం ఆగడాలకు అడ్డుకట్ట వేయకుండా మధ్యవర్తితో భేరసారాలు మరింత సమాచారంతో మీ ముందుకు మరో ఎపిసోడ్ (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో)